తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 100 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజీలు : 08 బుధవారం 11 - 11 - 2026 వెల రూ. 2 రూ/

ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మర్చిపోవద్దు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నూతన డీఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి
- శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల ముఖాముఖి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు
- ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దని సూచించారు
- నూతన డీఎస్పీలతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ :

గతంలో గ్రూప్-1 నియామకాల ప్రక్రియ చాలా ఆలస్యంగా జరిగేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియ చేపట్టినట్లు గుర్తు చేశారు. గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండేదని విమర్శించారు. అవగాహన లేనివారిని బోర్డులో నియమించి గత ప్రభుత్వం తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని - మిగతా 2 లో

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
- సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
- వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం

హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన - మిగతా 2 లో



రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

- రాంచందర్ రావు తీవ్ర విమర్శలు
- సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమ వుతున్నారన్న రాంచందర్ రావు
- నక్సల్స్ హింసను గానీ, పుల్వామా దాడిని గానీ ఖండించే ధైర్యం రాహుల్‌కు లేదని విమర్శ

హైదరాబాద్ :

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత - మిగతా 2 లో

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

- మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు
- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్‌స్కీ-మోదీ చర్చ
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



ఢిల్లీ :

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది.బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 - మిగతా 2 లో

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా



- రాహుల్ విషయంలో అడ్డుకోలేదు: సోనియా గాంధీ
- సోనియా 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం విడుదల
- చిన్నప్పటి నుంచే రాహుల్‌కు రాజకీయాలంటే ఆసక్తి అని వెల్లడి
- ముప్పని తెలిసినా రాజీవ్ రాజకీయాల్లో కొనసాగాడని వ్యాఖ్య
- తండ్రి నిర్ణయాలను రాహుల్ గౌరవించేవాడని రాసిన సోనియా
- అమేథీతో రాహుల్, ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి

ఢిల్లీ :

భర్త రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి రావడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని, ఆయన ఆ రంగంలోకి వెళ్లవద్దని వేడుకున్నానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ వెల్లడించారు. అయితే కుమారుడు రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి - మిగతా 2 లో



చైనా వ్లాగర్లు భారత్‌పై తప్పుడు ప్రచారం

- విదేశాంగ శాఖ తీవ్ర ఖండన
- ఢాకాలోని పేద ప్రాంతాలను న్యూఢిల్లీగా చిత్రీకరిస్తున్న చైనా వ్లాగర్లు
- ఢాకా కేంద్రంగా లైవ్‌స్ట్రీమింగ్
- దుష్ప్రచారానికి పాల్పడుతున్న 150 మందికి పైగా చైనా పౌరులు
- చైనీయుల అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ

ఢిల్లీ :

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని వెనుకబడిన ప్రాంతాలను న్యూఢిల్లీగా తప్పుగా చూపిస్తూ, భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు - మిగతా 2 లో

సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర

6,000 మీటర్ల లోతులో ఏముంది?

సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా 'మత్స్య-6000' జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోన్న భారత్

ముగ్గురు వ్యక్తులను 6 వేల మీటర్ల లోతుకు తీసుకెళ్లేలా దీని రూపకల్పన

600 బార్‌ల నీటి ఒత్తిడిని తట్టుకునేలా టైటానియంతో గోళాకార గది నిర్మాణం - మిగతా 2 లో

తుపాన్ల దెబ్బకు అన్నదాతకు అపార నష్టం



- రెండు తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- అర్నబ్, మురసు తుపాన్ల ప్రభావంతో భారీగా పంట నష్టం
- 7.09 లక్షల మందికి పైగా రైతులపై ప్రభావం
- అర్నబ్ తుపానుతో రూ.2,392.84 కోట్ల వ్యవసాయ పంట నష్టం

అమరావతి :

అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో మొత్తం 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.అర్నబ్ తుపానుతో 3,27,843 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 5,23,136 మంది రైతులపై ప్రభావం పడింది. ఈ తుపాను వల్ల వ్యవసాయ పంటలకు ఏకంగా రూ.2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపానుతో 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 1,86,269 మంది రైతులపై ప్రభావం పడింది.రెండు తుపాన్లతో కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను ఉద్యాన పంటల నష్టాల ఎన్యుమరేషన్ 99.24 శాతం పూర్తయింది. కానీ, మురసు తుపాను నష్టాల నమోదు - మిగతా 2 లో

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

- తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు
- కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్
- భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్, కొత్త పారిశ్రామిక విధానాలకు ఆమోదం
- కీలక పరిపాలనా నిర్ణయాల దిశగా కేబినెట్ సమావేశం
- ఈ భేటీలో 30కి పైగా అంశాలపై మంత్రివర్గం చర్చించింది
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ



అమరావతి :

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటంతో పాటు భారీ పెట్టుబడులు ఆకర్షణే ప్రధాన అజెండాగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐటీ, ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో కొత్త విధానాలకు ఆమోదం లభించింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ విధానంలోనూ మార్పులకు పచ్చజెండా ఊపారు. విద్యుత్, గ్రీన్ ఎనర్జీ, పట్టణాభివృద్ధి, పోలీసు వ్యవస్థలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఐటీ, ఏఐ, రోబోటిక్స్, సెమీకండక్టర్ రంగాలకు సంబంధించి 3 కీలక విధాన నిర్ణయాలు తీసుకుంది.2026-31 ఏపీజీసీ-ఎక్స్‌ఆర్ విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026-2036 - మిగతా 2 లో



ఏపీ వైపు మరో అల్పపీడనం

- దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్షసూచన
- ఈనెల 13న ఆగ్నేయ బంగాళా - ఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం
- దక్షిణ కోస్తా రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- తెలంగాణలో క్రమంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

అమరావతి :

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 13న కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది ఏర్పడిన 24 గంటల్లోనే మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా, ఆపై వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అనంతరం ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఈ - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 11 - 11 - 2026

సంపాదకీయం

వైజ్ఞానిక జగత్తులో మహామానవి



గ్రాము బంగారం 18 రూపాయలుగా ఉన్న 1903లో గ్రాము రేడియం లక్షా యాభై వేల డాలర్లు. అలాంటి రేడియంను కనుగొన్నందుకు 1903లో నోబెల్ బహుమతి అందుకున్నారు మేరీ క్యూరి. దానికి పేటెంట్ రిజిస్టర్ చేసుకోమని శ్రేయోభిలాషులు సలహా ఇస్తే "రేడియం కరుణ సాధనం.. అది మానవాళి అంతటికీ చెందుతుంది" అని ప్రకటించిన మహామానవి ఆమె. అప్పుడామె పేటెంట్ తీసుకొని ఉంటే సంపద విషయంలో నేడు బిల్‌గేట్స్, వారన్ బఫెట్, ఫోర్డ్, అంబానీ, అదానీలు ఆమె వారసుల ముందు అంగుష్ఠమాత్రులు అయ్యేవారు. గత శతాబ్ద కాలంలో క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ఉపశమనం పొంది తమ జీవితకాలాల్ని పొడిగించుకున్న కోట్లాది మానవులు ఆమెకు ఋణపడ్డారు.మనిషి తెలివితేటల్ని (ఐ.క్యూ.) కొలిచేందుకు పరీక్ష ఉంటుంది. ఇది 100 కంటే ఎక్కువ ఉంటే ఆ వ్యక్తిని మేధావిగా భావిస్తారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఐ.క్యూ 120. అలాంటిది మేరీ క్యూరి ఐ.క్యూ 200. ఇంత ఐ.క్యూ ఉన్నవాళ్లు ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ లేరు. అంతేకాదు నోబెల్ బహుమతి పొందిన తొలి మహిళా శాస్త్రవేత్త మేరీ క్యూరి. 1903లో భౌతికశాస్త్రంలోనూ, 1912లో రసాయనశాస్త్రంలోనూ నోబెల్ పొందారు. రెండు నోబెల్స్ పొందిన ఏకైక స్త్రీ మాత్రమే కాదు, రెండు వేర్వేరు శాస్త్రాల్లో నోబెల్ పొందిన ఏకైక వైజ్ఞానికురాలు కూడా.పోలెండ్‌లోని వార్సా నగరంలో 1867 నవంబర్ 7న వ్లాదిస్లోవ్ స్కాడావస్కి, బ్రానిస్లోవా దంపతులకు మేరీ జన్మించారు. ఆమె అసలు పేరు మేర్సా స్కాడావస్కా. ముద్దుపేరు మాన్యా. తండ్రి, తాతలు ఉపాధ్యాయులు. కొన్నాళ్లకు తల్లి క్షయవ్యాధికి గురై చనిపోయింది. అప్పట్లో పోలిష్ విశ్వవిద్యాలయంలో మహిళలకు ప్రవేశం లేదు. మేరీ అక్క పారిస్ వెళ్లి వైద్య విద్యలో చేరగా, మాన్యా అనేక పనులు చేస్తూ కష్టపడ్డారు. చివరకు 1891లో ఆమె కూడా పారిస్ చేరి, ఫ్రెంచి భాషా సౌలభ్యం కోసం తన పేరును మేరీగా మార్చుకొని పారిస్ విశ్వవిద్యాలయంలో చేరారు. 1893లో భౌతికశాస్త్రం, 1894లో గణితశాస్త్రంలోనూ పట్టభద్రురాలయ్యారు. పరిశోధనల క్రమంలో పియరీ క్యూరీతో పరిచయమై అది ప్రేమగా మారి 1895లో పెళ్లికి దారితీసింది.భర్త పియరీ కూడా నోబెల్ బహుమతి పొందారు. వారి పెద్ద కూతురు ఇరిన్, ఆమె భర్త జోలియట్‌లకు 1935లో నోబెల్ బహుమతి లభించింది. మేరీ క్యూరి మరో కూతురు ఈవ్ భర్తకు 1965లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. మేరీ మనుమరాలు హెలెన్ లాంగ్‌విన్ పారిస్ విశ్వవిద్యాలయంలో అణు భౌతికశాస్త్రంలో ప్రొఫెసర్. మనుమడు ఇయర్ జోలియట్ ప్రముఖ జీవ రసాయన శాస్త్రవేత్త. ఇంతమంది శాస్త్రవేత్తలు ఒకే కుటుంబంలో ఉండటం అద్వితీయం. అపూర్వం. రేడియోస్కోపీ (రేడియో ధార్మిక దర్శిని) అనే కొత్త పదాన్ని మేరీ సృష్టించారు. అలాగే రేడియో ధార్మికత అనే పదాన్ని తొలిసారి ఆమే ఉపయోగించారు. ఆమె కనుగొన్న రేడియం... కేన్సర్ నయం చేయటానికి ఉపయోగించవచ్చని తర్వాత తెలిసింది. ఈ రేడియం థెరపీని కొన్ని దేశాల్లో క్యూరీ థెరపీ అని పిలుస్తారు.మేరీ లింగ వివక్షకు కూడా లోనయ్యారు. పియరీ తానే ఇవన్నీ కనుగొని భార్య పేరు పెట్టాడని ప్రచారం జరిగింది. ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కి జరిగిన ఎన్నికల్లో ఇంతటి విద్వత్ కల్గిన విదుషీమణి కేవలం స్త్రీ అన్న కారణంతో ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. రెండు శాస్త్రాలలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ అయినా... వార్సా, క్రాకో విశ్వవిద్యాలయాలు ఆమెకు పరిశోధన అవకాశాన్ని తిరస్కరించాయి. పారిస్ విశ్వవిద్యాలయంలో చేరే నాటికి అక్కడ 1,825 మంది విద్యార్థుల్లో 23 మంది మాత్రమే స్త్రీలు. అందులోనూ భౌతికశాస్త్రంలో మేరీ ఒక్కరే. ఆమె క్రిస్టియన్ కాదని యూదు జాతి స్త్రీ అని, ఫ్రెంచి దేశీయురాలు కాదని పత్రికలు సైతం ప్రచారం చేయటం విడ్డూరం. నిజానికి ఆమెకు మెట్టినిల్లు అయిన ఫ్రాన్స్‌కు ఆమె కారణంగా చాలా గౌరవం దక్కింది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఆమె కనుగొన్న ఎక్స్ కిరణాలు వెదజల్లే రేడియో ధార్మిక మూలకాలతో గాయపడ్డ సైనికుల శరీరంలో బుల్లెట్లు ఎక్కడున్నాయో తెలుసుకొని యుద్ధంలో ఫ్రాన్సుకు సేవ చేశారు.యూరప్‌లో విజ్ఞానశాస్త్రాలలో డాక్టరేట్ పొందిన తొలి స్త్రీ కూడా ఈమె. పారిస్ విశ్వవిద్యాలయంలో తొలి మహిళా ఆచార్యురాలు కూడా మేరీనే. 'రేడియాలజీ ఇన్ వార్' అనే గ్రంథంలో పియరీ క్యూరీ జీవిత చరిత్రను ఆమె రాశారు. షికాగో విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు వారెన్ హార్డింగ్ ఆమెకు ఒక గ్రాము రేడియంను బహూకరించారు. ఆమె మొత్తం 483 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. ఆమె 19 డిగ్రీలు, 19 బంగారు పతకాలు పొందారు.పరిశోధనల కారణంగా ఆమెకు టింటినిటస్ అనే వ్యాధి సోకింది. కళ్లకి నాలుగుసార్లు ఆపరేషన్ జరిగింది. లుకీమియా వచ్చింది. రేడియో ధార్మికత సోకటం వల్ల ఎముక మజ్జ దెబ్బతింది. చివరకు 1934 జూలై 4న క్యూరీ మరణించారు. ఆ మహతల్లి తన జీవితాన్ని మానవాళి అభ్యున్నతి కోసమే సమర్పించి, పురుషుల కంటే స్త్రీలు అన్నింటా మిన్న అని ప్రపంచానికి చాటి చెప్పారు.

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

మొదటిపేజీ తరువాయి - ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్-ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

మొదటిపేజీ తరువాయి - రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సైన్యాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వరుసగా విఫలమవుతూనే ఉన్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బస్తర్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకుని వారిలో నైతిక స్థైర్యాన్ని నింపారని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే గతంలో బస్తర్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైనప్పుడు ఆ ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఖండించలేదని దుయ్యబట్టారు. బస్తర్‌లో నక్సలైట్ల హింసను గానీ, పుల్వామాలో జవాన్ల వీరమరణాన్ని గానీ, ఉగ్రవాద దాడులను గానీ ఖండించే ధైర్యం రాహుల్ గాంధీకి ఎన్నడూ లేదని, కనీసం బాధితులకు సానుభూతి కూడా తెలపలేదని ఆరోపించారు.ఇటీవల బస్తర్ పర్యటనలో మోదీ మాట్లాడుతూ... ఆయుధాలు పట్టిన నక్సలిజం అంతమవుతున్నప్పటికీ, వివిధ సంస్థల్లో చొరబడిన "మేధో నక్సల్స్" రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... విపక్షాలను ప్రధాని నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపిస్తూ, దేశద్రోహి ఎవరో చర్చించేందుకు రావాలని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై రామచందర్ రావు స్పందిస్తూ... రాహుల్ గాంధీ వియత్నాం, రష్యా, అమెరికా వంటి దేశాలకు పారిపోకుండా, నేరుగా పార్లమెంట్‌కు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు.

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర



మొదటిపేజీ తరువాయి - రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ విధానానికీ పచ్చజెండా ఊపింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0లో సవరణలకు ఆమోదముద్ర వేసింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఈ-ప్యాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ సంస్థకు అనుమతులు మంజూరు చేసింది. మాడ్యులర్ ఎక్విప్‌మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.570.20 కోట్లు కాగా 2,565 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అదానీ క్లౌడ్ హబ్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నివేదికను కూడా పరిశీలించింది.తిరుపతి జిల్లా నాయుడుపేటలో కార్బన్ కాస్మో సంస్థకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.4,000.20 కోట్లతో ఎల్ఎఫ్‌పీ ప్రీకర్సర్, క్యాథోడ్ మెటీరియల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. దీంతో 700 మందికి ఉపాధి లభించనుంది. తిరుపతిలో డిక్సన్ సంస్థకు కూడా అనుమతులు ఇచ్చింది. 700 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేసే యూనిట్ ద్వారా 2,300 మందికి ఉద్యోగాలు రానున్నాయి. భీమిలిలో అమానం సంస్థ ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 512 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మొత్తం పెట్టుబడి 31,387 కోట్ల రూపాయలు. 1000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. భోగాపురంలో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్‌కు భూముల బదలాయింపు ప్రతిపాదనకూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రావలి స్పిన్నర్స్ పరిశ్రమ విస్తరణకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది. 236.92 కోట్ల రూపాయల పెట్టుబడితో చేపట్టే దీని ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది.రాధీ గ్రీన్ ఎనర్జీ, న్యూల్యాండ్ ల్యాబ్స్ సంస్థలకు ప్రోత్సాహకాలు మంజూరు చేసే ప్రతిపాదనలకూ ఆమోదం తెలిపింది. విజయవాడలో 15 మెగావాట్ల వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ ప్లాంటు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రోజుకు 1,023 టన్నుల చెత్తను ఈ ప్లాంటులో ప్రాసెస్ చేయనున్నారు. ఇందుకు జెన్‌కోకు చెందిన 5.50 ఎకరాల భూమిని విజయవాడ నగరపాలక సంస్థకు ఉచితంగా బదలాయించనున్నారు. పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ సేఫ్టీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయనుంది. డీజీపీ పరిధిలో ఈ విభాగం పని చేస్తుంది. ఐజీ స్థాయి అధికారి డైరెక్టర్‌గా వ్యవహరించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు కొత్త పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన సన్నిధి యాదవ, అదనపు సన్నిధి యాదవ పోస్టులను మంజూరు చేసింది. దేవాదాయ శాఖ శిల్ప విభాగంలో చీఫ్ స్థపతి పోస్టు ఏర్పాటుకూ పచ్చజెండా ఊపింది.చిన్న మాడ్యులర్ రియాక్టర్ల సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యానికీ అనుమతించాలని కేబినెట్ నిర్ణయించింది. సెంబ్‌కార్ప్ సంస్థకు సంబంధించిన 48.73 కోట్ల రూపాయల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనను షరతులతో క్రమబద్ధీకరించింది. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ అనుమతులు ఇచ్చింది. గ్రీన్‌కో సౌర విద్యుత్ ప్రాజెక్టుకు ప్రస్తుతం ఉన్న 500 మెగావాట్ల సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లకు పెంచనున్నారు.

ఏపీ వైపు మరో అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి - అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే భారీ వర్షాల కంటే ఎక్కువగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతుండటంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.ప్రస్తుత సమాచారం ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇటీవలే వచ్చిన అర్నబ్, మురను తుపానుల ప్రభావంతో రాష్ట్రంలో పంటలు, రహదారులు, విద్యుత్ స్తంభాలకు భారీ నష్టం వాటిల్లిన నేపథ్యంలో అధికారులు తాజా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. రానున్న రోజుల్లో బంగాళాఖాతంలో మరిన్ని తుపానులు లేదా తీవ్ర అల్పపీడనాలు ఏర్పడే పరిస్థితులు లేకపోలేదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.తాజా అల్పపీడన పరిణామాలతో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో వాతావరణం అలజడిగా మారనుంది. సముద్రంలో అలల ఉద్ధృతి పెరగడంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నవంబర్ 14, 15 తేదీల్లో మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని విపత్తు నిర్వహణ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. సోమవారం రాత్రి రాష్ట్రంలోని దాదాపు 16 జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 14.7 డిగ్రీల నుంచి 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో 14.7 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.ఈ అల్పపీడనం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున, దాని గమనం మరియు తీవ్రతలో మార్పులు జరిగే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తాజా బులెటిన్ల ద్వారా స్పష్టత ఇవ్వనుంది.

తుపాన్ల దెబ్బకు అన్నదాతకు అపార నష్టం

మొదటిపేజీ తరువాయి - మాత్రం 32.77 శాతమే పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.మురను నష్టాల నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని సూచించారు. నష్టాల నమోదు పూర్తయిన వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.ం

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా

మొదటిపేజీ తరువాయి -

రావాలనుకున్నప్పుడు మాత్రం తాను అడ్డుకోలేదని తెలిపారు. తన జీవిత ప్రయాణాన్ని వివరిస్తూ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో ఈ విషయాలను ప్రస్తావించారు. ఈ పుస్తకం మంగళవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.రాహుల్‌కు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేదని సోనియా గుర్తుచేసుకున్నారు. ముప్పు ఉందని తెలిసినా రాజీవ్ ధైర్యంగా రాజకీయాల్లో కొనసాగిన తీరును రాహుల్ గౌరవించేవారని తెలిపారు. రాజీవ్ రాజకీయాల్లోకి వెళ్లవద్దని దశాబ్దాల క్రితమే తాను వేడుకున్నానని, ఆ నిర్ణయం వల్ల కుటుంబం కూడా ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఆందోళన చెందానని పుస్తకంలో రాశారు. తండ్రి రాజకీయాల్లో కొనసాగడంపై రాహుల్ విభేదించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అయినప్పటికీ రాజీవ్ విలువలు, ధైర్యం పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉండేదని పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గంతో రాహుల్, ప్రియాంక గాంధీ వాద్రాలకు విడదీయలేని అనుబంధం ఉందని సోనియా తెలిపారు. రాహుల్‌ను చిన్నతనంలోనే రాజీవ్ పలుమార్లు అమేథీకి తీసుకెళ్లారని, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను దగ్గరగా పరిచయం చేసేందుకు కూడా ప్రయత్నించారని గుర్తుచేసుకున్నారు. ప్రియాంక కూడా కుటుంబం పోటీ చేసిన ప్రతి ఎన్నికలో అమేథీలోనే ఉండి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు.అయితే ఆ సమయంలో ప్రియాంక ప్రధానంగా తన పిల్లల పెంపకం, బౌద్ధ అధ్యయనాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేయడంపై దృష్టి పెట్టారని సోనియా వివరించారు. రాహుల్ విదేశాల నుంచి భారత్‌కు వచ్చినప్పుడల్లా తాను లేదా ప్రియాంకతో కలిసి అమేథీకి వెళ్లేవారని తెలిపారు. ఆ పర్యటనల సమయంలోనే అక్కడి ప్రజలతో మరింతగా మమేకమై, వారి తరఫున పనిచేయాలనే ఆసక్తి రాహుల్‌లో పెరిగిందని పేర్కొన్నారు.కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో రాహుల్ ఎంఫిల్ కోసం డెవలప్‌మెంట్ స్టడీస్ ఎంచుకున్నారని సోనియా తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనూ భారత్‌లో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనించేవారని చెప్పారు. రాహుల్ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని పార్టీ నేతలు బలంగా కోరారని, ఆ నిర్ణయం తీసుకుంటే ఆయన జీవన విధానం పూర్తిగా మారిపోతుందని వివరించారు. ప్రజా జీవితంలోకి వచ్చాక ప్రతి అడుగునా పరిశీలన, విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాహుల్‌కు తెలుసన్నారు. తనతో, ప్రియాంకతో చర్చించిన తర్వాత, చాలాసేపు ఆలోచించి ఆయన రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారని సోనియా వెల్లడించారు.2004 మార్చిలో అమేథీ నుంచి పోటీ చేస్తానని రాహుల్ ప్రకటించారు. సోనియా గాంధీ పక్కనే ఉన్న రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. తొలి ఎన్నికలోనే రాహుల్ భారీ మెజార్టీతో గెలిచారని సోనియా పేర్కొన్నారు. అనంతరం తన బాధ్యతలను ఉత్సాహంగా స్వీకరించి, రాజీవ్ గాంధీ తరహాలో గ్రామీణ అమేథీలో పరిశ్రమలు, వ్యాపార సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.

భారత్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న చైనా వ్లాగర్లు

మొదటిపేజీ తరువాయి - చైనా వ్లాగర్లు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. భౌగోళిక ప్రాంతాలను కావాలని వక్రీకరిస్తూ ఇటువంటి తప్పుడు కథనాలు ప్రచారం చేయడం వల్ల, ఆ పనులకు పాల్పడేవారికి మరియు వారి వెనుక ఉన్న శక్తుల విశ్వసనీయతకే భంగం కలుగుతుందని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వ్యవహారంపై స్పందించారు. ఈ విషయంపై మీడియాలో వచ్చిన కథనాలను తాము పరిశీలించామని తెలిపారు. "ఏ దేశంపైనైనా ఇలాంటి వక్రీకరించిన చిత్రాన్ని చూపించే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరం. ఢాకాను ఢిల్లీగా చూపించేందుకు విదేశీ శక్తులను వినియోగించడం, తప్పుడు ప్రచారాలు చేయడం వల్ల ఈ పనులను చేసేవారి, వీటి వెనుక ఉన్నవారి విశ్వసనీయత మాత్రమే దెబ్బతింటుంది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.బంగ్లాదేశ్‌లోని ఢాకా నగరంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల నుంచి దాదాపు 150 మందికి పైగా చైనా పౌరులు వీడియోలు రికార్డ్ చేస్తూ, సోషల్ మీడియాలో లైవ్‌స్ట్రీమింగ్ నిర్వహిస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఆ ప్రాంతాలను న్యూఢిల్లీలోని భాగాలుగా పేర్కొంటూ, భారతీయుల జీవన ప్రమాణాలు, పారిశుధ్యం, ఆహారపు అలవాట్లు, పేదరికంపై వారు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతర్జాతీయ వీక్షకులలో భారత్‌పై ప్రతికూల భావనను కలిగించే ఉద్దేశంతోనే ఈ తరహా భౌగోళిక వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.ఢాకాలోని టేకిపారా, ఉత్తర వంటి ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా ఈ కార్యకలాపాలు సాగుతున్నాయి. వ్లాగర్లు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అక్కడే ఉంటూ లైవ్‌స్ట్రీమింగ్ చేస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రముఖ దినపత్రిక 'ప్రథమ్ ఆలో' కథనం ప్రకారం... చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌కు చెందిన 'మియాన్‌మియాన్' అనే మహిళ నవంబర్ 1న ఉత్తర సెక్టార్ 12లోని ఒక కాలువ పక్కన నిలబడి లైవ్‌స్ట్రీమింగ్ చేసింది. ఆ ప్రాంతాన్ని న్యూఢిల్లీగా తన వీక్షకులకు పరిచయం చేస్తూ... "ఇది న్యూఢిల్లీ. ఇక్కడి ఇళ్లు చాలా మురికిగా ఉంటాయి. రేకుల ఇళ్లలో కనీసం ఫ్యాన్ కూడా ఉండదు. ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంగా, అపరిశుభ్రంగా ఉంది. ఇక్కడ శాంతిభద్రతల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది" అని తప్పుడు ప్రచారం చేసింది.మరో ఘటనలో, టేకిపారా ప్రాంతంలోని టీ దుకాణాల వద్ద ఓ చైనీయుడు లైవ్‌స్ట్రీమింగ్ చేస్తూ స్థానికుల జీవనశైలిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశాడు. "చూడండి, వీరు టీ తాగుతున్నారు. ఇది ఎలాంటి టీయో తెలుసా ఇది ఆవు మూత్రంతో చేసిన టీ. వీరు ఆవు మూత్రం టీ తాగుతారు" అంటూ వ్యాఖ్యానించినట్లు 'ప్రథమ్ ఆలో' తన కథనంలో పేర్కొంది.ఇలాంటి ఘటనలు మే 2026 నుంచి నిరంతరం వెలుగుచూస్తున్నాయని, ఇది కేవలం మురికివాడలను చిత్రీకరించడం మాత్రమే కాకుండా, మరొక దేశంలోని ప్రాంతాల

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 11 - 11 - 2026

విశాఖపట్టణంలో రేషన్ డీలర్ల మీడియా సమావేశం

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి విజ్ఞప్తి



విశాఖపట్టణం (తెలుగు కలం) (నవంబర్ 10) : ప్రతినిధి : రాష్ట్ర రేషన్ డీలర్స్ సమాఖ్య ఆధ్వర్యంలో విశాఖపట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీలర్లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు, ప్రభుత్వానికి వారి డిమాండ్లను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా రేషన్ డీలర్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి బిశ్వంబర్ బసు మరియు రాష్ట్ర రేషన్ డీలర్స్ అధ్యక్షులు దివి లీలా మాధవరావు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రేషన్ దుకాణాల వద్ద కొత్తగా ప్రవేశపెట్టిన క్యూ ఆర్ కోడ్ విధానం వల్ల డీలర్లు అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక సమస్యల కారణంగా పంపిణీ ప్రక్రియలో ఎదురవుతున్న అడ్డంకులను తొలగించాలని వారు కోరారు. అలాగే, నిత్యావసర సరుకుల పంపిణీకి సంబంధించి కిలోకు రూ. 2/- చొప్పున కమిషన్‌ను పెట్టి చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ఎండీ వాహనాల అమలు సమయంలో డీలర్లు చాలా ఇబ్బందులు పడ్డారని, అప్పట్లో జరిగిన పొరపాట్లు లేదా ఇబ్బందులు మళ్లీ పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా రేషన్ షాపుల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత ఉండాలని, భవిష్యత్తులో షాపులను డోర్ నంబర్ల ఆధారంగానే కేటాయించాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మండల స్థాయిలో అధికారులకు వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న ఆర్థిక మరియు నిర్వహణా పరమైన సమస్యలను పరిగణనలోకి తీసుకొని, రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి తగిన పరిష్కారం చూపాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

సేవలో రాయదుర్గం ముద్ర

8వ సమాజ సేవకుల సమ్మేళనానికి అనూష ఎంపిక



రాయదుర్గం (తెలుగు కలం) (నవంబర్ 10) : రాయదుర్గానికి చెందిన శ్రీరామ్ ఫౌండేషన్ ప్రతినిధి పి. అనూష 8వ సమాజ సేవకుల ఆత్మీయ సమ్మేళనానికి ఎంపికయ్యారు. ఆల్ ఇండియా **NGOµs** వెల్ఫేర్ అసోసియేషన్, ఖదీ= ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నవంబర్ 15న గుంటూరులోని రెవెన్యూ కల్యాణ మండపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.?ఆల్ ఇండియా చీ+హ'ం వెల్ఫేర్ అసోసియేషన్, ఖదీ= ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొడవటికంటి బాలరాజు ఆధ్వర్యంలో జరగనున్న ఈ సమ్మేళనంలో సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తరించడం, ప్రజలకు చేరువకావడంపై చర్చించనున్నారు. తన సామాజిక సేవకు గుర్తుగా ఈ ప్రతిష్టాత్మక సమ్మేళనానికి అనూష ఎంపిక కావడం పట్ల శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

మేక , గొర్రెల పెంపకం దార్లు అప్రమత్తంగా ఉండాలి

పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు

అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 10) : ప్రతినిధి : గొర్రెలు మరియు మేకల పెంపకందారుల సహకార సంఘాల ద్వారా ఒక్కొక్కరికి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు రుణాలు మంజూరు చేయిస్తామంటూ కొంతమంది మధ్యవర్తులు, దళారులు అమాయక పెంపకందారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న విషయం ఇటీవల జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుల వారి దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని గొర్రెలు, మేకల పెంపకందారులు మరియు సహకార సంఘాల సభ్యులు ఇటువంటి అసత్య ప్రచారాలను నమ్మి మోసపోవద్దని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ పి. ప్రేమ్ చంద్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అమలు చేసే ఏ పథకంలోనైనా లబ్ధిదారుల ఎంపిక సంబంధిత పథకం యొక్క మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాలు మరియు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. రుణాలు మంజూరు చేయిస్తామంటూ ముందస్తుగా డబ్బులు డిమాండ్ చేసే మధ్యవర్తులను, దళారులను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ఆయన సూచించారు. రుణాల మంజూరు పేరుతో ఎవరైనా డబ్బులు అడిగినట్లయితే వారికి ఎటువంటి నగదు చెల్లింపులు చేయవద్దని, సంబంధిత పథకం వివరాలను నేరుగా పశుసంవర్ధక శాఖ అధికారులను సంప్రదించి తెలుసుకోవాలని తెలిపారు. అలాగే, రుణాలు ఇప్పిస్తామని నమ్మించి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసినట్లయితే వెంటనే సంబంధిత పశుసంవర్ధక శాఖ అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ పథకాలపై అధికారిక సమాచారం ఆధారంగానే నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారులందరికీ విజ్ఞప్తి చేశారు.

పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం



పెనుకొండ (తెలుగు కలం) (నవంబర్ 10) : ప్రతినిధి : పెనుకొండలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని మంత్రివర్గం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా పెనుకొండ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 1245-1లో రెండు ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.మంత్రి సవిత చేసిన విశేష కృషితో ఈ ప్రతిపాదన ఫలించింది. పదో తరగతి పూర్తి చేసుకున్న యువతకు ఈ కళాశాల ద్వారా వృత్తి, సాంకేతిక విద్యను అందించనున్నారు. పెనుకొండ ప్రాంతంలో కియా మోటార్స్ తో పాటు అనేక అనుబంధ పరిశ్రమలు విస్తరిస్తున్నందున, స్థానిక యువతకు ఆయా పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు లభించేందుకు ఈ ఐటీఐ ఎంతో దోహదపడుతుందని మంత్రి సవిత తెలిపారు. 2029 నాటికి ఇరవై లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న కూటమి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కళాశాల ఏర్పాటుతో పెనుకొండ నియోజకవర్గంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థులకు సాంకేతిక శిక్షణ పొందడానికి చక్కటి అవకాశం లభిస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల ఏర్పాటుకు కేబినెట్‌లో సానుకూల నిర్ణయం తీసుకోవడం పట్ల సీఎం చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మరియు సహచర మంత్రులకు మంత్రి సవిత ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

గుత్తి మండలంలో గ్రామ సర్పంచ్

ఎన్నికల ప్రశాంతత కోసం పోలీసుల అవగాహన సదస్సులు



గుత్తి (తెలుగు కలం) (నవంబర్ 10) : ప్రతినిధి : గుత్తి మండలంలో రాబోయే గ్రామ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పకడ్బంది చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా గుత్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ధరణి కిషోర్, ఎస్ఐ రామకృష్ణ మరియు సిబ్బంది కలిసి గుత్తి మండలంలోని చెర్లోపల్లి, రాజాపురం, తురకపల్లి గ్రామాలలో పర్యటించి ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 29వ తేదీన జరగనున్న గ్రామ సర్పంచ్ ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను కోరారు. ఎన్నికల వేళ శాంతిభద్రతల పరిరక్షణకు అందరి భాగస్వామ్యం ఎంతో కీలకమని వారు స్పష్టం చేశారు. ఈ గ్రామసభలలో ఎన్నికల నిర్వహణతో పాటు ప్రజల దైనందిన భద్రతకు సంబంధించిన పలు కీలక అంశాలపై పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రయాణాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయాల్లో ఉపయోగపడే డయల్ 100 సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. అలాగే, ఇళ్లలో దొంగతనాలు జరగకుండా అనుసరించాల్సిన భద్రతా పద్ధతులపై హెచ్చరించారు. ప్రస్తుత డిజిటల్ కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల బారిన పడకుండా ఉండటానికి ప్రజలు అనుసరించాల్సిన మెలకువలను, అనుమానాస్పద కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీటితో పాటు పోక్సో చట్టం, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలపై గ్రామస్తులకు చైతన్యం కల్పించారు. సమాజంలో చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారానే నేరాలను నివారించవచ్చని ఈ సందర్భంగా పోలీసులు తెలిపారు.

పంచాయతీ ఎన్నికల నామినేషన్లపై కలెక్టర్ హెచ్చరిక

నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహణ





అనంతపురం (తెలుగు కలం) (నవంబర్ 10) : గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికల-2026లో భాగంగా నిర్వహించే నామినేషన్ల ప్రక్రియలో అధికారులు అత్యంత నిష్పక్షపాతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించి స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, జోనల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో ఈ జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం విజయవంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎటువంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ఆయా గ్రామ పంచాయతీలలో నోటిఫికేషన్‌ను ప్రకటించడం, నామినేషన్లను స్వీకరించడం, వాటిని పరిశీలించి తుది జాబితా రూపొందించడం, పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించడం వంటి అన్ని కీలక విధులను స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు ఎంతో బాధ్యతగా నిర్వర్తించాలన్నారు. గతంలో జరిగిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో తలెత్తిన కొన్ని సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, స్టేజ్-1 అధికారులు ఈసారి మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎవరికైనా ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని నిబంధనల ప్రకారం నిష్పక్షపాతంగా పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి వివాదాలకు, అవాంఛనీయ సంఘటనలకు అస్కారం లేకుండా ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, సజావుగా ముగించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కల్యాణదుర్గం, అనంతపురం, గుంతకల్లు డీడీవోలతో పాటు స్టేజ్-1 రిటర్నింగ్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, జోనల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్ వివాదం

తౌషిక్, మౌలాబి మృతి కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్



నింగరాయకొండ (తెలుగు కలం) (నవంబర్ 10) : ప్రతినిధి : ప్రకాశం జిల్లా నింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో జరిగిన విద్యార్థి తౌషిక్ అనుమానాస్పద మృతి మరియు ఆ తర్వాత న్యాయం కోసం పోరాడుతూ అతని తల్లి మౌలాబి మృతి చెందిన ఘటనలో తీవ్ర సంచలనం రేకెత్తించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ హైప్రొఫైల్ కేసులో కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు వాకా చైతన్య రెడ్డితో పాటు హాస్టల్ వార్డెన్ బాబ్జిలను పోలీసులు అరెస్ట్ చేశారు. మొత్తం ఐదుగురు నిందితులుగా ఉన్న ఈ కేసులో ఇద్దరిని అదుపులోకి తీసుకోగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. కోచింగ్ సెంటర్ నిర్వహణ తీరు, అక్కడ పనిచేస్తున్న సిబ్బంది పాత్ర, మరియు విద్యార్థుల భద్రతకు సంబంధించి కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా ఈ అరెస్టులు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కనిగిరికి చెందిన తౌషిక్ సింగరాయకొండ మండలం మూలగుంటపాడులోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో ఉంటూ విద్యనభ్యసిస్తున్నాడు. ఈ క్రమంలో గత ఫిబ్రవరి 14న కోచింగ్ సెంటర్ ప్రాంగణంలో తౌషిక్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తమ కుమారుడి మృతిపై తల్లిదండ్రులు తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ హత్యేనని, కేవలం ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తూ కోచింగ్ సెంటర్ యాజమాన్యం మరియు సిబ్బందిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ వచ్చారు. కుమారుడి మృతికి గల అసలు కారణాలను వెల్లడించాలని, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలని కోరుతూ తౌషిక్ తల్లి మౌలాబి అలుపెరగని పోరాటం సాగించారు. కోచింగ్ సెంటర్ ఎదుట ఆందోళనలు నిర్వహించడంతో పాటు న్యాయం కోసం అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. అయినప్పటికీ తనకు ఎక్కడా న్యాయం జరగడం లేదన్న తీవ్ర ఆవేదన, నిరాశలతో సెప్టెంబర్ 10వ తేదీన ఆమె అదే కోచింగ్ సెంటర్ వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో సెప్టెంబర్ 12న ఆమె తుదిశ్వాస విడిచారు. తౌషిక్, మౌలాబిల వరుస మరణాలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించడంతో పాటు ప్రజలను విస్మయానికి గురిచేశాయి. ఈ రెండు మరణాలపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరుతూ బాధిత కుటుంబం మరియు ప్రజా సంఘాలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ కేసు దర్యాప్తు విషయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రంగా స్పందించి పలు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఘటనకు సంబంధించిన పక్కా ఆధారాలను సేకరించడం, ఫోరెన్సిక్ కోణంలో లోతుగా పరిశీలించడం, ఒక ఉన్నతాధికారి ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై న్యాయస్థానం ప్రత్యేక దృష్టి సారించింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేసి నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. ఇన్నాళ్లుగా తమ కుమారుడి మృతికి న్యాయం కోరుతూ ఒంటరి పోరాటం చేసిన ఆ కుటుంబానికి ఈ పరిణామం అత్యంత కీలకమైన మలుపుగా మారింది. అయితే, ఈ అరెస్టులతో కేసు దర్యాప్తులో ముందడుగు పడినప్పటికీ, తౌషిక్ మృతి వెనుక అసలు నిజాలు ఏమిటి, మౌలాబి చేసిన ఆరోపణల్లోని వాస్తవాలు ఏంటి, ఈ రెండు విషాద ఘటనల్లో ఎవరెవరి పాత్ర ఎంతవరకు ఉందనే కోణాలపై పోలీసుల పూర్తి స్థాయి దర్యాప్తులో మరిన్ని నిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే బియ్యం విక్రయించాలి

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు



అనంతపురం తెలుగుకలం నవంబర్ 10 : అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టరు వారి ఆదేశాల మేరకు, జిల్లా పౌరసరఫరాల కార్యాలయంలో బియ్యం ధరల నియంత్రణ మరియు విక్రయాల పర్యవేక్షణపై సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి నేతృత్వంలో జరిగిన ఈ సమావేశానికి విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, లీగల్ మెట్రాలజీ (కొలతలు మరియు తూనికలు), రైస్ మిల్లర్ల సంఘం, హోల్సేల్ మరియు రిటైల్ బియ్యం వ్యాపార సంఘాల ప్రతినిధులు, డి-మార్ట్, రిలయన్స్ వంటి బిగ్ చైన్ సూపర్ మార్కెట్ల నిర్వాహకులు మరియు పౌరసరఫరాల శాఖ అధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో బియ్యం ధరలు పెరుగుతున్న నేపథ్యంలో సామాన్య ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల బియ్యానికి సంబంధించి కిలోకు గరిష్ట రిటైల్ విక్రయ ధరలను నిర్ణయించినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి తెలిపారు. ఇందులో భాగంగా బిపిటి-3291 (సోనా), బిపిటి -5204 (సాంబా), కెఎన్ఎం రకాల బియ్యానికి కిలోకు రూ.66/-, హెచ్ఎంటి మరియు ఆర్ఎన్ఆర్ రకాల బియ్యానికి కిలోకు రూ.76/-, జై శ్రీరామ్ రకానికి కిలోకు రూ.82/- మరియు ఎంటీయూ సాధారణ రకాల బియ్యానికి కిలోకు రూ.47/- చొప్పున ధరలను నిర్ణయించినట్లు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు రైస్ మిల్లర్లు, హోల్సేల్ మరియు రిటైల్ బియ్యం వ్యాపారులు, డి-మార్ట్, రిలయన్స్ వంటి బిగ్ చైన్ సూపర్ మార్కెట్ల నిర్వాహకులు తమ విక్రయ కేంద్రాలు, దుకాణాల వద్ద ప్రభుత్వం నిర్ణయించిన బియ్యం ధరల పట్టికను వినియోగదారులకు స్పష్టంగా కనిపించే ప్రదేశంలో తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట రిటైల్ విక్రయ ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించరాదని, ఒకే రకమైన బియ్యాన్ని వేర్వేరు బ్రాండ్ల పేర్లతో విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేయరాదని తెలిపారు. అలాగే ప్యాకింగ్ చేసి విక్రయించే ప్రతి బియ్యం సంచిపై నిర్ణయించిన గరిష్ట చిల్లర విక్రయ ధర (ఎమ్మార్పీ) తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సోనామసూరి మరియు బీపీటీ రకం బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కిలోకు రూ.66/- చొప్పున వినియోగదారులకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని వ్యాపారులకు సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్సేల్ మరియు రిటైల్ వ్యాపారులు, బిగ్ చైన్ సూపర్ మార్కెట్ల నిర్వాహకులందరూ ప్రభుత్వ నిర్ణయాలకు అనుగుణంగా బియ్యం విక్రయాలు కొనసాగించాలని కోరారు. ఎవరైనా వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించినా, ఒకే రకమైన బియ్యాన్ని వేర్వేరు బ్రాండ్ల పేర్లతో అధిక ధరలకు విక్రయించినా, లేదా ప్యాకింగ్ చేసిన బియ్యం సంచులపై వీ్రా ముద్రించకుండా విక్రయించినా సంబంధిత వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పకడ్బందీగా అమలు చేసేందుకు పౌరసరఫరాల, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో బియ్యం విక్రయ కేంద్రాలు, దుకాణాలు మరియు గోదాములపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు. తనిఖీలలో నిర్ణీత ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించినా, తక్కువ తూకంతో విక్రయించినా సంబంధిత వ్యాపారులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జరిమానాలు విధించడం జరుగుతుందని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులు స్పష్టం చేశారు. అంతేకాకుండా బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని సరసమైన ధరలకు అందుబాటులో ఉంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు వ్యాపారులందరూ ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు రాయదుర్గం విద్యార్థి ఎంపిక

రంపచోడవరంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించిన అనంతపురం జట్టు

కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కావలి వెంకటేష్



మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి.మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా? కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

లోతైన శ్వాస తీసుకోవాలి

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

చల్లటి నీరు తాగాలి

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.

హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు..

ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!

మౌనంగా ఉండాలి

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.

అక్కడి నుంచి వెళ్లిపోవాలి

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

మొబైల్ చూడండి



మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

ఇష్టమైన సంగీతాన్ని వినాలి

కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటకి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవిక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హాల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

ఆయుర్వేద అమృతం తిప్పతీగ..! ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..



గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగ అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెం గుపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
బుధవారం 11 - 11 - 2026

ఉద్యోగులకు గుడ్ న్యూస్.. కనీస పింఛన్ రూ.1000 నుంచి రూ.3000 లకు పెంపు..!



పీఎఫ్ చందాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్ న్యూస్ చెప్పే అవకాశం. ఎంప్లాయి పెన్షన్ స్కీమ్ కింద ఇచ్చే కనీస పెన్షన్ పెరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కనీస పింఛన్ రూ.1000 గా ఉంది. అయితే ఈ కనీస పెన్షన్ ను పెంచాలని ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈపీఎఫ్ఓ సంస్థ ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కనీస పింఛనును రూ.3 వేలకు పెంచేందుకు ఆ సంస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. కనీస పెన్షన్ రూ.3000 ఇచ్చేందుకు కేంద్ర ఒకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖతో కార్మిక శాఖ చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. నవంబర్ 19న ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ప్రత్యేక ఎజెండాగా కనీస పింఛన్ విషయం గురించి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 81.48 లక్షల ఎంప్లాయి పెన్షన్ స్కీమ్ పెన్షన్ దారులు ఉన్నారు. ఇందులో సుమార్ 73.55 లక్షల మందికి రూ.3 వేల లోపు పింఛన్ తీసుకుంటున్నారు. కనీస పింఛన్ రూ.3 వేలకు పెంచిదే వీరందరికి లబ్ధి చేకూరనుంది. కాగా సెప్టెంబర్ ఈపీఎఫ్ఓ సంస్థ కనీస జీతాన్ని రూ.15 వేల నుంచి రూ.15 వేలకు పెంచింది. దీంతో పీఎఫ్ చందా పెరిగింది. ఇప్పుడు కనీస పెన్షన్ గురించి కూడా ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మీ జీతంలో పీఎఫ్ ఎంత కట్ అవుతుంది.. అందులో పెన్షన్‌కు ఎంత వెళ్తుంది..! 2014లో ఈపీఎఫ్ఓ కనీస వేతన పరిమితిని రూ.6,500 నుంచి రూ.15 వేలకు పెంచింది. అప్పుడు కూడా కనీస పింఛనును రూ.1000 చేసింది. 2014 కు ముందు చాలా మందికి రూ.1000 లోపు పింఛన్ ఉండేది. పెరిగిన ద్రవ్యోల్బణం దృష్టిలో ఉంచుకుని కనీస పింఛన్ ను రూ. 5000 చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే కేంద్రం మాత్రం రూ.3000 కనీస పింఛన్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే పీఎఫ్ చందాదారులకు అందరికి పింఛన్ వస్తుందా సందేహాలు ఉన్నాయి. ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం పీఎఫ్ చందా కంట్రీబ్యూషన్ కనీసం 10 సంవత్సరాలు ఉండాలి. వారే పింఛన్ తీసుకునేందుకు అర్హత సాధిస్తారు. 10 సంవత్సరాలు పీఎఫ్ సర్వీస్ లేకుంటే వారు పెన్షన్ కు అనర్హులు. పెన్షన్ కు అర్హత సాధించిన వారికి 58 ఏళ్ల ఈపీఎస్ పింఛన్ వస్తుంది. ఈ పింఛన్ అనేది మీ ఈపీఎస్ ఖాతాలో జమైన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. ఒక వేళ 10 ఏళ్ల కంటే పీఎఫ్ సర్వీస్ తక్కువగా ఉండి.. వారు ఉద్యోగం మానేస్తే వారు పీఎఫ్ మొత్తం, పింఛన్ జమైన మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవచ్చు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రేపు స్టాక్ మార్కెట్‌కు సెలవు.. ఎందుకంటే..!



దీపావళి-బలిప్రతిపద సందర్భంగా ఈ వారం నిర్వహించిన ప్రత్యేక ముహూరత్ ట్రేడింగ్ సెషన్ తర్వాత భారత స్టాక్ మార్కెట్‌కు ఒక సెలవు ప్రకటించారు. నవంబర్ 10, 2026, మంగళవారం నాడు ఎన్ఎస్ఈ బీఎస్ఈ లలో ట్రేడింగ్ జరగదు. గత వారం మార్కెట్ భారీ లాభాలను నమోదు చేయడంతో సోమవారం నాటి ఇంట్రాడే ట్రేడింగ్‌లో నిఫ్టీ, సెన్సెక్స్‌లలో కొంత లాభాల స్వీకరణ కనిపించింది. గత వారం ఈ సూచీలు దాదాపు 8%-9% వృద్ధిని సాధించాయి. దీపావళి-బలిప్రతిపద సెలవు దినం కారణంగా నవంబర్ 10, మంగళవారం నాడు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో ట్రేడింగ్ ఉండదు. ఈ రోజున క్యాపిటల్ మార్కెట్, డెరివేటివ్స్ మార్కెట్, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్, డెట్ మార్కెట్ విభాగాల్లో లావాదేవీలు నిలిపివేస్తారు. 2026లో దీపావళి పండుగను నవంబర్ 8, ఆదివారం నాడు జరుపుకున్నారు. ఆదివారం జరిగిన ప్రత్యేక 'ముహూరత్ ట్రేడింగ్' సెషన్‌లో మార్కెట్లు పరిమిత పరిధిలోనే కదలాడాయి. నిఫ్టీ , సెన్సెక్స్‌లు లాభాలతో ప్రారంభమైనప్పటికీ, సెషన్ ముగిసే సమయానికి స్వల్ప నష్టాలను నమోదు చేశాయి. నవంబర్ నెలలో దీపావళి-బలిప్రతిపద సెలవుతో పాటు, మరో రోజు కూడా (వారాంతపు సెలవులకు అదనంగా) స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉంటుంది. 'ప్రకాశ్ గుర్పురబ్ - శ్రీ గురు నానక్ దేవ్' జయంతి సందర్భంగా నవంబర్ 24న స్టాక్ మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. ఆ రోజున ఈక్విటీలు, కమోడిటీలు, ఇతర విభాగాల్లో ట్రేడింగ్ జరగదు. నవంబర్‌లో ఉన్న ఈ రెండు సెలవులతో పాటు, డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా కూడా ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు మూసి ఉంటాయి. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. సోమవారం నాడు భారత ఈక్విటీ మార్కెట్లు నిలకడను ప్రదర్శించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 107.25 పాయింట్లు (0.13%) పెరిగి 81,106.65 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 58.25 పాయింట్లు (0.23%) పెరిగి 25,044.65 వద్ద ముగిసింది. రూపాయి విలువ పెరగడం, బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే తక్కువగా ట్రేడ్ అవుతున్న ముడి చమురు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర ప్రవాహాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతు ఇచ్చాయి. రంగాల వారీగా పీఎస్‌యూ బ్యాంకులు, ఫార్మా, హెల్త్‌కేర్ ముందంజలో ఉన్నాయి సోమవారం నాటి సెషన్‌లో రంగాల ట్రెండ్‌లు మిశ్రమంగా కొనసాగాయి. నిఫ్టీలోని పీఎస్‌యూ బ్యాంకులు, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్‌లు బలమైన కొనుగోలు ఆసక్తిని ఆకర్షించగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెటల్స్, ఎఫ్ఎంసీజీ రంగాలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫార్మాస్యూటికల్, హెల్త్‌కేర్ స్టాక్‌లు కూడా విస్తృత మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్ సానుకూలంగా కొనసాగాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఎస్బీఐ నుంచి అదిరిపోయే పథకం.. రూ.5 లక్షల పెట్టుబడిపై వడ్డీ ఎంతంటే..!



చాలా మంది ఉద్యోగులు రిటైర్డ్ మెంట్ తర్వాత ఆనందంగా జీవితం గడపాలని చూస్తారు. వారికి రిటైర్డ్ మెంట్ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయి. ఆ డబ్బులు వారు కచ్చితమైన, సురక్షితమైన రాబడి వచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతారు. అలాంటి వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం సరిపోతుంది. వివిధ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లె రకరకాల వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. పెద్ద బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టాలనుకునేవారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని కొనసాగిస్తోంది. అదే అమృత్ వృద్ధి పథకం. ఈ ప్రత్యేక పెట్టుబడి కాలపరిమితి 444 రోజులు, అంటే 14.5 నెలలు ఉంటుంది. ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.45 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.05% వార్షిక వడ్డీని చెల్లిస్తోంది. ఈ పథకం హామీతో కూడిన రాబడి ఇస్తోంది. అంతాకేకాకుండా 444 రోజులు పూర్తికాకముందే మీకు డబ్బు అవసరమైతే మీరు మీ గడువుకు ముందే మూసివేయవచ్చు. అయితే బ్యాంకు నిబంధనల ప్రకారం దీనికి జరిమానాలు విధిస్తారు. రూ.5 లక్షల వరకు ఉన్న డిపాజిట్లపై 0.50% జరిమానా, రూ.5 లక్షల నుంచి రూ.3 కోట్ల మధ్య ఉన్న డిపాజిట్లపై 1 శాతం ఫైన్ విధిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన 7 రోజులలోపు ఖీణని మూసివేస్తే వడ్డీ చెల్లించరు. బ్యాంకు ఉద్యోగులు, పెన్షనర్లకు ఎఫ్డీని గడువుకు ముందే మూసివేసినందుకు విధించే జరిమానా నుంచి మినహాయింపు ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన బ్యాంక్ ఆఫ్ ఇండియా.. వడ్డీ రేట్లు పెంపు..! ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి బ్యాంకు వెళ్లాల్సిన అవసరం లేదు. అర్హులైన కస్టమర్లు యాప్ ద్వారా లేదా అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవను ఉపయోగించి అమృత్ వృద్ధి పథకం కింద తెరవవచ్చు. ఇందులో రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే సాధారణ పౌరులకు 40,472 వడ్డీతో కలిపి మొత్తం 5,40,472 వస్తాయి. సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం వడ్డీ చెల్లిస్తారు కాబట్టి వారికి వచ్చే మొత్తం ఎక్కువగా ఉంటుంది. ఎస్బీఐలో ఇదే పథకం కాకుండా వివిధ కాలపరిమితుల ఎఫ్డీలు ఉన్నాయి. సాధారణ ఖీణ కాలపరిమితులలో రెండు నుంచి మూడు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై ప్రస్తుతం అత్యధికంగాసాధారణ కస్టమర్లకు 6.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.90 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-45 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 3.05 శాతం, 46-179 రోజుల కాలపరిమితిపై 4.90 శాతం, 180-210 రోజుల డిపాజిట్లపై 5.65 శాతం, 211 రోజుల నుంచి ఏడాది లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 5.90 శాతం వడ్డీని అందిస్తోంది. ఒకటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 6.25 శాతం వడ్డీ లభిస్తుండగా, మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 6.30% వడ్డీ లభిస్తుంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

అదరగొడుతున్న ఫార్మా మల్టిబ్యాగర్ స్టాక్ ఇదే..!



ఫార్మాస్యూటికల్ కంపెనీ సాయి లైఫ్ సైన్సెస్ షేర్లు సోమవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో దాదాపు 9 శాతం పెరిగి రూ.1,897.30 వద్ద ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి బలమైన పనితీరు కనబరచడంతో స్టాక్ లో కొనుగోళు పెరిగాయి. ఎన్ఎస్ఈ లో ఈ షేరు స్వల్పంగా తగ్గి రూ.1,738.80 వద్ద ప్రారంభమైనప్పటికీ వెంటనే పుంజుకుని లాభాల్లోకి వచ్చింది. ఆ తర్వాత కొంత లాభాలను కోల్పోయినప్పటికీ సానుకూల ధోరణిలోనే కొనసాగింది. ఉదయం 11 గంటల సమయానికి ఈ షేరు 4.7 శాతం లాభంతో రూ.1,825.90 వద్ద ట్రేడవుతోంది. ఈ పెరుగుదలతో, ఎన్ఎస్ఈలో అత్యధిక విలువతో ట్రేడైన షేర్లలో ఒకటిగా సాయి లైఫ్ సైన్సెస్ నిలిచింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం దాదాపు 65 లక్షల షేర్లు చేతులు మారగా వీటి విలువ రూ.1,197.23 కోట్లుగా ఉంది. మార్కెట్ ఒత్తిడిలో ఉన్నప్పటికీ 2026లో దలాల్ స్ట్రీట్‌లో 'మల్టీబ్యాగర్' స్టాక్‌గా సాయి లైఫ్ సైన్సెస్ అవతరించింది. ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు ఈ ఫార్మా షేరు 105 శాతం లాభపడగా, ఇదే కాలంలో నిఫ్టీ 50 సూచీ 5 శాతం క్షీణించింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 112 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎక్స్చేంజ్ ఫైలింగ్ ప్రకారం సెప్టెంబర్ త్రైమాసికంలో సాయి లైఫ్ సైన్సెస్ ఏకీకృత నికర లాభం గత ఏడాదితో పోలిస్తే 17 శాతం పెరిగి రూ.98 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.84 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లాభాలతో ప్రారంభమై క్షణాల్లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్.. కారణం ఏంటంటే.27లో కంపెనీ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 23 శాతం వృద్ధితో రూ.659 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలంలో ఎబిట్డా 20 శాతం పెరిగి రూ.187 కోట్లకు చేరుకోగా గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.156 కోట్లుగా నమోదైంది. ఆదాయం ఆధారంగా ఈ త్రైమాసికంలో ఎబిట్డా మార్జిన్ గత ఏడాది ఇదే కాలంలోని 29 శాతం నుంచి 28 శాతానికి తగ్గింది.27 మొదటి ఆరు నెలల కాలానికి తమ క్యాపెక్స్ వ్యయం రూ.621 కోట్లుగా ఉందని కంపెనీ తెలిపింది. రూ.1,100 నుంచి రూ.1,300 కోట్ల మొత్తం క్యాపెక్స్ అంచనాకు అనుగుణంగానే ఇది కొనసాగుతోంది. గత త్రైమాసికంలో చేర్చుకున్న మొట్టమొదటి ఎండ్-టు-ఎండ్ ఇంటిగ్రేటెడ్ సహకారంతో కార్యకలాపాలను ప్రారంభించినట్లు కూడా కంపెనీ ప్రకటించింది. సాయి లైఫ్ సైన్సెస్ సీఆర్ఓ, సీడీఎంఓ వ్యాపారాలలో బలమైన పనితీరు, పటిష్టమైన ఆదాయాల పంపిణీ, ప్రపంచ ఫార్మా అవుట్‌సోర్సింగ్ అవకాశాన్ని అందిపుచ్చుకునే దాని సామర్థ్యంపై పెరుగుతున్న విశ్వాసం కారణంగా దాని రేటింగ్ గణనీయంగా పెరిగిందని ఎన్బీఐ సెక్యూరిటీస్ పేర్కొంది. 1999లో స్థాపించిన సాయి లైఫ్ సైన్సెస్ కాలక్రమేణా కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ గా రూపాంతరం చెందింది. ఈ కంపెనీకి హైదరాబాద్, బీదర్, మాంచెస్టర్, బోస్టన్‌లలో తయారీ కేంద్రాలు ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రూ.500 నోట్లు రద్దు చేయాలి.. సీఎం చంద్రబాబు డిమాండ్..!



కరెన్సీ నోట్లకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోనే కాదు.. సమాజంలోనూ అవినీతి పోవాలంటే.. అవినీతి కంట్రోల్ కావాలంటే 500 రూపాయల నోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనకు పెద్ద నోట్ల రద్దు ఓ మార్గమని ఆయన చెప్పారు..ఇప్పుడు మార్కెట్ లో ఉన్న 500 రూపాయల నోట్లు రద్దు చేసినట్లయితే అవినీతి తగ్గిపోతుందన్నారు సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. నోట్ల స్థానంలో డిజిటల్ కరెన్సీని ఉత్తమమైన మార్గమని పేర్కున్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ కరెన్సీని ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద నోట్లు అంటే 100, 200 రూపాయల నోట్లు మాత్రమే ఉండాలని.. అంతకు మించి ఉండాల్సిన అవసరం లేదన్నారు. గతంలో 2 వేలు, వెయ్యి నోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశానని.. అందుకు తగ్గట్టుగానే ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం 2 వేలు, వెయ్యి నోట్లను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా 500 నోట్ల రూపాయలను రద్దు చేసినట్లయితే అవినీతి తగ్గుతుందని చెప్పారు. ప్రజలు అందరూ డిజిటల్ కరెన్సీని వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. అప్పుడే అవినీతి తగ్గుతుందన్నారు. రాబోయే రోజుల్లో అవినీతిపై యుద్ధం చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా నోట్ల విషయంలోనూ సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. బంగారం ధరలు తగ్గాయని సంబర పడకండి.. ముందుంది ముసళ్ళ పండుగ అంటున్న కామర్జ్‌బ్యాంక్.. కేంద్ర ప్రభుత్వం 2016 నవంబర్ 8న పెద్ద నోట్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ నిర్ణయం సంచలనంగా మారింది. ప్రజలు తమ వద్ద ఉన్న పాత రూ.1000, రూ.500 నోట్లను మార్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే రూ.2000 నోట్లు, రూ.200 నోట్లను తీసుకొచ్చారు. కొద్ది సంవత్సరాల తర్వాత రూ.2000 నోట్లను కూడా నిలిపివేశారు. ప్రజల వద్ద ఉన్న రూ.2000 నోట్లను బ్యాంకుల్లో జమ చేయాలని ఆర్బీఐ సూచించింది. ప్రజల వద్ద రూ.2000 నోట్లు దాదాపుగా బ్యాంకుల వద్దకు వెళ్లిపోయాయి. ఇప్పుడు రూ.1000 కొత్త నోట్లు వస్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం ఇప్పటికే ట్వీట్ చేసింది. కొత్త రూ.1,000 నోటు విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం సరైంది కాదని స్పష్టం చేసింది. తాజాగా చంద్రబాబు వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.500 నోట్లు కూడా రద్దు చేస్తే బెటరే అని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం లంచాలు తీసుకునే వారు రూ.500 నోట్లు తీసుకుంటారని.. వాటిని రద్దు చేయడం వల్ల అవినీతి తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

షేర్ మార్కెట్ ఇన్వెస్టర్లకు అలర్ట్.. నేడు స్టాక్ మార్కెట్ సెలవు

ట్రేడింగ్ తిరిగి ఎప్పుడంటే..



దీపావళి-బలిప్రతిపద పండుగ సందర్భంగా 2026 నవంబర్ 10 మంగళవారం నాడు భారత స్టాక్ మార్కెట్లకు సెలవు ప్రకటించారు. దేశీయ ప్రధాన స్టాక్ ఎక్స్చేంజీలైన బాంబే స్టాక్ ఎక్స్చేంజ్ నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ లలో ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్, సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాలలో ట్రేడింగ్ పూర్తిగా నిలిపివేయబడింది. అలాగే కమోడిటీ డెరివేటివ్స్ విభాగంలో ఉదయం పూట ట్రేడింగ్ నిలిపివేయబడినప్పటికీ.. సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం సెషన్‌లో ట్రేడింగ్ యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుంది. వారాంతపు సెలవులు మినహా, 2026 ఎన్ఎస్ఈ, బీఎస్ఈ క్యాలెండర్ల ప్రకారం నవంబర్ 24 మంగళవారం నాడు శ్రీ గురు నానక్ దేవ్ జయంతి సందర్భంగా, డిసెంబర్ 25 శుక్రవారం నాడు క్రిస్మస్ సందర్భంగా మార్కెట్లు మూసివేయబడనున్నాయి. సెలవు అనంతరం తదుపరి సాధారణ ట్రేడింగ్ సెషన్ 2026 నవంబర్ 11 బుధవారం ఉదయం 9:15 గంటలకు తిరిగి ప్రారంభం కానుంది. దీనికి ముందు నవంబర్ 9 సోమవారం నాడు జరిగిన మార్కెట్ ప్రారంభంలో తీవ్ర నష్టాలు నమోదైనప్పటికీ, చివరికి కనిష్ట స్థాయిల నుండి కోలుకుని ప్రధాన సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 107.25 పాయింట్లు లేదా 0.13% పెరిగి 81,106.65 వద్ద స్థిరపడగా, ఇంట్రాడేలో ఇది 340.01 పాయింట్లు పెరిగి 81,339.41 గరిష్టాన్ని తాకింది. 50 షేర్ల ఎన్ఎస్ఈ నిఫ్టీ 58.25 పాయింట్లు లేదా 0.23% లాభపడి 25,044.65 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. రంగాల వారీగా పీఎస్‌యూ బ్యాంక్ సూచీ ఏకంగా 3.65% పెరిగి అత్యుత్తమ పనితీరు కనబరిచింది. బ్యాంక్ నిఫ్టీ, ఫార్మా రంగాలు లాభపడగా, ఐటీ సూచీ 1.22%, మెటల్ సూచీ 0.46% చొప్పున క్షీణించాయి. విస్తృత మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 0.29%, స్మాల్‌క్యాప్ 0.10% లాభపడినప్పటికీ, బీఎస్ఈలో 2,316 స్టాక్‌లు నష్టపోగా 1,922 షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. కాగా ఆదివారం జరిగిన ప్రత్యేక ముహూర్త ట్రేడింగ్‌లో సూచీలు నష్టాలతో ముగియడం తొమ్మిదేళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. గతంలో 2017లో సెన్సెక్స్ 0.6% క్షీణించగా, 2016లోనూ స్వల్పంగా నష్టపోయింది. ముహూర్త ట్రేడింగ్‌కు ముందు గత వారం స్టాక్ మార్కెట్లు బలమైన ర్యాలీని చూశాయి. సెన్సెక్స్ 6,569 పాయింట్లు పెరగగా, నిఫ్టీ దాదాపు 9% లాభపడింది. ఫలితంగా బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.29 లక్షల కోట్ల పెరిగి 500 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. నవంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పటివరకు వి4.1 బిలియన్లకు పైగా భారత ఈక్విటీలలో పెట్టుబడులు పెట్టడం మార్కెట్‌కు మద్దతుగా నిలిచింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు వి98 వద్ద ఉండటం, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు తగ్గడం కొం



తొలిసారి కాబోయే భార్యతో సాయి దుర్గాతేజ్.. మెగా హీరో పోస్ట్ వైరల్

మెగా కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిదుర్గా తేజ్ కిరణ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నవంబరు 5న హైదరాబాద్‌లోని హిల్టన్ హైదరాబాద్ జీవోమ్ వ్యాలీ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. కొణిదెల, అల్లు కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెల, రామ్‌చరణ్, అల్లు అర్జున్, స్నేహారెడ్డి, అల్లు బాబీ, నీలా షా, వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి, వారి కుమారుడు వాయువ్ తేజ్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలను రామ్ చరణ్‌తో పాటు మెగా హీరోలంతా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వీరి పెళ్లి విషయం బయటకు తెలిసింది. అయితే సాయిదుర్గా తేజ్ మాత్రం నిశ్చితార్థం రోజు ఎలాంటి ఫోటోలను షేర్ చేయలేదు. దీంతో ఆయన కాబోయే భార్యను ఎలా పరిచయం చేస్తాడా అనే ఆసక్తి మెగా అభిమానుల్లో నెలకొంది. ఎట్టకేలకు నేడు తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ.. 'ఐ లవ్ యూ' అంటూ ఎంగేజ్‌మెంట్‌లో కిరణ్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేశాడు. ఇలా సింపుల్ ప్రేమలేఖతో తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. కాగా, కిరణ్, సాయిదుర్గా తేజ్ కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరిద్దరి చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. ముదట్లో స్నేహితులుగా ఉన్న వీరిద్దరు..కొన్నాళ్ల తర్వాత ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

పెళ్లి డేట్ ఫిక్స్..

ఎంగేజ్‌మెంట్ తర్వాత సాయిదుర్గా తేజ్ పెళ్లి డేట్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. తాజాగా పెళ్లి డేట్‌ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 10న హైదరాబాద్‌లో వీరి వివాహం జరగనుంది. ఈ వేడుకకి మెగా ఫ్యామిలీతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.



ఏడేళ్ల తర్వాత తమిళంలో నటిస్తున్నా.. 'ఓం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మమ్ముట్టి!

మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి శుక్రవారం జరిగిన 'ఓం' ప్రీ-రిలీజ్ వేడుకలో తనదైన శైలిలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సినిమా విశేషాలను పంచుకుంటూ సరదాగా, అదే సమయంలో ఆసక్తికరంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'పేరన్బు' చిత్రం తర్వాత సరిగ్గా ఏడేళ్లకు తాను మళ్లీ ఒక తమిళ సినిమా చేస్తున్నానని మమ్ముట్టి తెలిపారు. ఆ సినిమా తర్వాత మరిన్ని మంచి తమిళ ప్రాజెక్ట్‌లు చేయాలని చాలా మందిని అడిగానని, కానీ ఎవరూ తనను పట్టించుకోలేదంటూ ఆయన చమత్కరించారు. అయితే, ఈ 'ఓం' సినిమా మాత్రం తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ వంటి దిగ్గజ నటులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇప్పుడు నా పక్కనే ధనుష్ కొడుకు ఉన్నాడు, వాడు ఎప్పుడు సినిమాల్లోకి వచ్చి నటిస్తాడో నాకైతే తెలియదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. ఈ చిత్ర కథాంశం గురించి మాట్లాడుతూ.. ఇందులో ఎన్నో వైవిధ్యమైన భావోద్వేగాలు ఉన్నాయని తెలిపారు. సామాన్య ప్రజల జీవితాలతో ముడిపడిన కొండ ప్రాంతపు నేపథ్యం, సాయిపల్లవి పాత్ర, ధనుష్ పాత్ర.. ఇలా ఎన్నో కథలు ఈ చిత్రంలో ఉన్నాయని, అయితే సినిమా కథను మాత్రం తాను ఇప్పుడే పూర్తిగా రివీల్ చేయబోనని స్పష్టం చేశారు. షూటింగ్ అనుభవాలను వివరిస్తూ.. ఈ సినిమా షూటింగ్ కేవలం 45 రోజుల్లో పూర్తవుతుందని మొదట్లో తనకు చెప్పారని, కానీ అది కాస్తా ఆరు నెలలకు పైగా సాగిందని చెప్పారు. ఇందులో స్మగ్గర్ నేపథ్యంలో సాగే ఘట్టాలు ఉండటంతో చాలా వరకు రాత్రిపూటే షూటింగ్ చేయాల్సి వచ్చిందని సరదాగా గుర్తుచేసుకున్నారు. తన ప్రసంగం ఎప్పుడూ సరదాగా నవ్వులు పంచేలా ఉంటుందని, కానీ ఈ సినిమా మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఎంతో సీరియస్‌గా ఉంటుందని మమ్ముట్టి తెలిపారు.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణ ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా? స్వామి రారా, కార్తికేయ, ఎక్కడిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ నాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?

'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. అది ఉందో లేదో? 'స్వయంభు' రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!



ఈ ఏడాది హ్యాట్రిక్ హిట్స్.. 'సీన్' కలెక్షన్ ఎంత?

ఈ ఏడాది సూర్య నామసంవత్సరంగా సాగుతుంది. ఎందుకంటే వేసవిలో ఓ సినిమాతో, వర్షాకాలంలో మరో మూవీతో.. ఇప్పుడు చలికాలంలో మరో చిత్రంతో వచ్చి పరసగా హిట్స్ కొట్టాడు. మరి లేటెస్ట్‌గా వచ్చిన 'సీన్'కి ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది? తొలిరోజు కలెక్షన్ ఎన్ని కోట్లు వచ్చాయ్? 'ఆవేశం' లాంటి క్రేజీ మూవీ తీసిన దర్శకుడు జీతూ మాధవన్.. హీరో సూర్యతో కలిసి చేసిన తమిళ మూవీ 'సీన్'. నజ్రియా హీరోయిన్ కాగా నస్లేన్ విలన్‌గా చేశాడు. ప్రమోషనల్ కంటెంట్‌తోనే బజ్ పచ్చేలా చేశారు. సినిమా కూడా అందుకు తగ్గట్లే అదిరిపోయింది. అటు తమిళం, ఇటు తెలుగు నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం చాలామందిని అలరిస్తోంది. ఇకపోతే తొలిరోజు ఈ సినిమాకు రూ.19.15 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. తమిళం నుంచి రూ.16.15 కోట్లు రాగా తెలుగు నుంచి రూ.3 కోట్ల మొత్తం రాబట్టినట్లు సమాచారం. ప్రస్తుతానికి టాక్ బాగుంది. దీపావళి సెలవులు కూడా కలిసొచ్చాయి కాబట్టి వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు పెరిగే అవకాశముంది. 'సీన్' విషయానికొస్తే.. క్రైమ్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పనిచేసే ప్రేమ్ రాజ్ (సూర్య) తన తెలివి తేటలతో క్లిష్టమైన కేసులను ఈజీగా సాల్వ్ చేస్తుంటాడు. సీరియల్ కిల్లర్ విక్టర్ (టోవినో థామస్)ను అరెస్ట్ చేసిన తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకుంటాడు. అది పెండింగ్‌లో ఉండగానే సగరంలో పరుస హత్యలు జరుగుతుంటాయి. అవన్నీ సీరియల్ కిల్లర్ విక్టర్ చేసిన మర్డర్స్ మాదిరే ఉంటాయి. విక్టర్ జైల్లో ఉంటే బయట ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది మిస్టరీగా మారుతుంది. అదే సమయంలో ప్రేమ్ సంబంధించిన ఓ సంచలన నిజం క్రైమ్ బ్రాంచ్ చీఫ్ స్టీఫెన్‌కి తెలుస్తుంది. దీంతో విక్టర్‌ని ఉద్యోగం నుంచి తప్పిస్తాడు. అయినప్పటికీ సీరియల్ కిల్లర్ కేసుని ప్రేమ్ సవాల్‌గా తీసుకుంటాడు. మాయ(నజ్రియా) సాయంతో ఈ కేసులను విచారిస్తుంటాడు. అసలు ఆ హత్యలు చేస్తున్నదెవరు? ప్రేమ్ ఆ సీరియల్ కిల్లర్‌ని ఎలా పట్టుకున్నాడు? పై అధికారుల దగ్గర ప్రేమ్ దాచిన నిజం ఏంటి? ప్రేమ్‌కు ఉన్న సమస్య ఏంటి? ఈ కేసు విచారణలో ప్రేమ్‌కి మాయ ఎలాంటి సహాయం చేసింది? ఈ కథలో ఈశ్వరన్ (నస్లేన్) పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.